www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక





# పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

## - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై13:

పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు గ్రామాలకు చెందిన 185 మంది అనారోగ్యానికి గురై సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరు అయినా 49 లక్షల 4 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్యశ్రీ పథకం వర్తించని వ్యాధులకు కూడా పేదలను అర్హుల ను చేస్తూ లక్షల రూపాయలను మంజూరు చేస్తు ఆదుకున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు అన్నారు. అనంతరం వారు వివిధ మండలాల నుండి వచ్చిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన సందర్భం గా లబ్ధిదారులు ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం అని, ప్రజల అభ్యున్నతే మిగతా 2లో..



# అమ్మపల్లిలో అమ్మ ఆదర్శం అధ్వానం

- ఐదు లక్షలతో పాఠశాలకు మరమ్మతులు
- చిన్నపాటి వర్షానికే చిటుకు.. పొటుకు..

వివరాలు 02లో..



# అచ్చంపేట మున్సిపాలిటీలో కంపు కంపు..

## ఏరులై పారుతున్న మురుగునీరు

- మున్సిపల్ అధికారులకు వినతులు ఇచ్చిన దండగే.. అంటున్న కాలనీవాసులు..
- నగర పంచాయతీ కమిషనర్ నిర్లక్ష్యమే అంటున్న కాలనీవాసులు



అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్)-ఆర్.భరత్ జూలై 13:

అచ్చంపేట మున్సిపాలిటీలో కంపు బాబోయ్ కంపు అంటూ.... దుర్వాసనతో బిక్కు బిక్కు మంటూ రోజులు గడుపుతున్నామని సాయి నగర్ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. రెండో వార్డులో నడిరోడ్డుపై మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్
ఆదివారం 14, జూలై 2024

# అమ్మపల్లిలో అమ్మ ఆదర్శం అధ్వానం

**పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:**

మండల పరిధిలోని అమ్మపల్లి ప్రాథమిక ఉన్నత పాఠ శాలలో పెచ్చులూడుతున్న పైకప్పుతో పాటు ఇతర మర మతులు చేసేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల సరసన చేర్చి నిధులు మంజూరు చేసింది. ఐదు లక్షలతో మరమ్మతులు చేపట్టిన అధికారులు పెచ్చులూడుతున్న పైకప్పును మరమ్మతు చేయడం, నెర్రెలు వారిన చోట రూపుమాపడం, శిథిలమైన దగ్గర మెరుగులు దిద్దడం వంటి పనులు చేపట్టారు. పాఠశాలల ప్రారంభానికి ముం దే ఈ పనులు చేపట్టి విద్యార్థులకు అసౌకర్యాలు కలిగిం చకూడదని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా పనులు పూర్తిచేసినా పరిస్థితి మాత్రం మునుపటి లాగే అధ్వానం గా మారింది. మరమ్మతులు చేసిన చోట యధావిధిగా చిన్నపాటి వర్షానికే తరగతి గదుల ముందు ఉండే వరం డాలో చిటుకు పిటుకు పెడుతూ విద్యార్థులకు అసౌకర్యం కలిగిస్తోంది. పేరుకు 5 లక్షలు ఖర్చు పెట్టినా కనీసం అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కాంట్రాక్టర్ బిల్లులు డ్రా చేసుకోవడమే లక్ష్యంగా పనులు నాసిరకంగా చేపట్ట డంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారుతోంది. శనివారం సాయంత్రం కురిసిన చిన్నపాటి చిరుజల్లులకే వరండాలో పోటుకు పెట్టి చిత్తడి చిత్తడిగా మారుతుండడంతో సోషల్ మీడియా వేదికగా అమ్మపల్లి గ్రామస్తులు అమ్మ ఆదర్శం అధ్వానంగా మారిందని పోస్టులు పెడుతుండడంతో అధి కారుల నిర్లక్ష్యం వాస్తవ పరిస్థితికి అద్దం పడుతోంది. నిధులు దుర్వినియోగం తప్పితే పాఠశాలలో మౌలిక వస తులు కాగితాల్లోనే మెరుగుపడ్డాయని గ్రామస్తుల నుంచి కామెంట్స్ మొదలయ్యాయి.

**60 లక్షలతో ప్రతిపాదనలు పంపించాం: పంచాయతీరాజ్ ఏఈ రాజేష్**

నూతన పాఠశాల భవన నిర్మాణానికి 60 లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని పంచాయతీ రాజ్ ఏఈ రాజేష్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మ తుల కోసం మంజూరైన నిధులతో పనులు నాణ్యవంతం గానే చేశాం. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే పరిశీ లించి మరమ్మతులు చేపడతామని అన్నారు.



# జడ్పీ ఉద్యోగి భాను ప్రసాద్‌ను పరామర్శించిన చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ గట్టుమీద భాను ప్రసాద్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి పరామర్శించారు. మూడు రోజుల క్రితం భాను ప్రసాద్ తో పాటు జూనియర్ అసిస్టెంట్ చిన్నారెడ్డిలు విధులు ముగించుకుని ఇంటికి వస్తున్న క్రమంలో ఎదురుగా వచ్చిన లారీని తప్పించబోయి పక్కనే ఉన్న కల్వర్టుకు బలంగా ఢీకొని తీవ్ర గాయాల పాలయ్యారు. సమాచారం తెలుసుకున్న చిన్నారెడ్డి శనివారం రాత్రి భాను ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. రోడ్డు ప్రమాద వివరాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





# పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి..)

పరమావధిగా పనిచేసే ప్రభుత్వమని, ప్రజలంతా పార్టీలకతీతంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, రాపాక సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, సురేష్ నాయక్, గిరగాని కుమారస్వామి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, పట్టణ వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# అచ్చంపేట మున్సిపాలిటీలో కంపు కంపు

(మొదటిపేజీ తరువాయి..)

మురుగునీరు ఏరులై పారుతున్న సంబంధిత మున్సిపల్ కమిషనర్ కాలనీవాసుల గోడు ఏం మాత్రం పట్టించుకోకుండా పెడ చెవిన పెడుతున్నారని కాలనీవాసులు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి కాలనీవాసి ల సమస్యలను తీర్చలేని మున్సిపాల్టీ అధికారులు మాకెందుకని పరువులు ప్రశ్నిస్తున్నారు. సాయిరాం థియేటర్ ముందర నుండి రైస్ మిల్లు వెనకాల కాలనీలో పిల్ల మధ్యన మురుగునీరు ప్రవహిస్తూ... చెత్తాచెదారంతో కూడుకపోయి చెరువుల తలపిస్తుందని కాలనీవాసులు లబోదిబోమని ఆరోపిస్తున్నారు. మున్సిపల్టీ అధికారులకు కాలనీ సమస్యలపై ఎన్ని వినతులు ఇచ్చిన శూన్యమే అంటున్నారు. మురువ కాలువలు, చెత్తాచెదారం, కంపు కొడుతూ.. దుర్వాసనతో ఉండడం పట్ల రోజులు గడుపుతున్నామని కాలనీ ప్రజలు మండి పడుతున్నారు. ఓ పక్క ఈగల, దోమల బెడద అధికమై పోతుందని తెలిపారు. మా కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా ఉన్నతాధి కారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కాలనీవాసులు కోడైకొస్తున్నారు. ఓటుకు మాత్రమేనా... అభివృద్ధి చేయడంలో ఎందుకు విఫలమవుతున్నారని కాలనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయ్యా ఇప్పటికైనా మా సాయి నగర్ కాలనీపై మీ పెద్ద మనసుతో మా సమస్యలు తీర్చండి మహాప్రభో అంటూ కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.









# మంత్రుల సరసన కౌన్సిలర్ బ్రహ్మం చారి

**-స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డికి ఘన సన్మానం**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి శనివారం స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన పదవీ బాధ్యతల స్వీకరణతో పాటు సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ వంటి అగ్ర నాయకులు పాల్గొని శివసేనారెడ్డిని ఘనంగా సన్మానించారు. అదే సందర్భంలో వనపర్తికి చెందిన కౌన్సిలర్ బ్రహ్మం చారి సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారితో ముచ్చటించారు. ఎన్నికల సమయంలో మేఘారెడ్డికి టికెట్ ఇవ్వాలని సదరు నేతలతో గట్టిగా పట్టు పట్టి ఇప్పించడంలో ఆయన పాత్ర చాలా కీలకం. వారితో ఉన్న చనువుతో శివసేనారెడ్డి సన్మాన కార్యక్రమంలో వారిని కలిసి వారితో సన్మాన కార్యక్రమంలో పాల్గొని చాలా సేపు ముచ్చటించారు.

# మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:






భారతీయ జనతా పార్టీ పూర్వరూపం భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి నుండి ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో వారి మొక్కలు నాటాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు మొక్కలు నాటుతున్నట్లు పట్టణ అధ్యక్షులు బచ్చు రాము తెలిపారు. శనివారం 25వ వార్డులో పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి నాయకులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ కొమ్ము సామేలు చిలుక లక్ష్మీనారాయణ జ్ఞానేశ్వర్ కడమంచి శివ పద్మ శివ గౌడ్ కుమార్ సాగర్ చంద్రుడు జమున అలివేలమ్మ ఆనంద్ కుమార్ విజయ నాగమణి పాల్గొన్నారు.

# వనపర్తిని క్రీడలకు నిలయంగా మలుస్తాం

**-రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో పాటు తాను కలిసి వనపర్తిని క్రీడలకు నిలయంగా మారుస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కార్పొరేషన్ పదవులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న శివసేనారెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా నియమించడంతో శనివారం గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి హాజరై ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన శివసేనా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదిగి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారన్నారు. క్రీడలలో రాష్ట్రస్థాయి పదవి సాధించిన శివసేనారెడ్డి, తాను కలిసి సమన్వయంతో క్రీడలకు వనపర్తిలో పెద్దపీట వేస్తామని చెప్పారు.

# ఉచిత మెడికల్ క్యాంపులు అభినందనీయం



**డాక్టర్స్ లను, రావుల సతీష్ ను అభినందిస్తున్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 3:

ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందనీయమని, తెలంగాణ ఉద్యమకారుడు, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం 5వ వార్డు కాకాగూడాలో తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రావుల సతీష్ ఆధ్వర్యంలో, టి.ఎక్స్ హాస్పిటల్ బంజారాహిల్స్ వారి సహకారంతో నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో చిన్న పిల్లల కోసం పీడియాట్రిక్ క్యాంపు ఏర్పాటు చేసి, అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్జల నాగేష్ హాజరై ఉచిత క్యాంపును పరిశీలించి, డాక్టర్స్, యజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఐదో వార్డులో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న రావుల సతీష్ ను కూడా గజ్జల నాగేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది డాక్టర్ ఐజాక్, సిబ్బంది ప్రవీణ్, రవి, శ్రీనివాస్, నాగరాజు, నవీన్, వర్షిత్, ప్రమోద్, కాక గూడ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివ పంచాక్షరి మహామంత్ర కోటి జప యజ్ఞ, సామూహిక లింగార్చన శుభారంభం

నేటి పోకాస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జులై : 13



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గల వీరశైవ సమాజం, చౌకి మఠం వారి ఆధ్వర్యంలో శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 జగద్గురువులు డాక్టర్. చంద్రశేఖర శివాచార్య మహాస్వామి వారి సాన్నిధ్యమున తొమ్మిది రోజులపాటు నిర్వహించే శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ, సామూహిక లింగార్చన కార్యక్రమం జగద్గురువులవారు నేడు పంచాక్షరి మంత్ర ఉపదేశంతో కార్యక్రమం శు భారంభం చేశారు. సామూహికంగా నిర్వహించే పంచాక్షరి మహామంత్ర జపం ఎంతో ఉత్కృష్టమైనదని, ఇలాంటి జపయోగంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని ఇలాంటి అవకాశం సదాశివపేట భక్తులకు దక్కింది అని జగద్గురువులు అన్నారు. ఇలాంటి సామూహిక ఆధ్యాత్మికమైన కార్యక్రమాల వల్ల లోకమంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో విరాజిల్లుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం, చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, కోశాధికారి పులు మామిడి వీరేశం, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, సమాజం గౌరవ సభ్యులు, అర్చక పురోహితులు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి భక్తులందరికీ కూడా అన్నప్రసాద అవతరణ లింగైక్య తోట శరణమ్మ-సదాశివుడు పటేల్ మరియు తోట మాణిక్యమ్మ- శంకరప్ప పటేల్ వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.



# అమ్మాయిపై అత్యాచారం.. నిందితుడి రిమాండ్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన చాకలి ఆంజనేయులు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయి (12 సంవత్సరాలు) పై అత్యాచారం చేసినట్లు సిఐ నాగభూషణరావు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఫోక్సో కింద కేసు నమోదు చేసి శనివారం కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# రోడ్లపై కెజ్విల్ ట్రాక్టర్ నడిపిస్తే సీజ్ చేస్తాం: ఎస్సై వెంకట్ రెడ్డి

సిర్గాపూర్ జులై 13(ఫోకస్ న్యూ స్):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ప్రజలకు పోలీస్ వారి హెచ్చరిక. పొలాల్లో వరి నాట్లకొరకు పొలాలు దున్నటానికి కెజ్విల్ టాక్టర్లను తీసుకెళ్తుంటారు దాని వల్ల రోడ్లు పడవుతున్నాయని కాబట్టి కెజ్విల్ చుట్టూ పట్టిలు బిగించుకొని తీసుకెళ్లాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. పట్టిలేకుండా కెజ్విల్ తో ట్రాక్టర్ నడిపిస్తే రోడ్ దెబ్బతిని త్వరగా గుంతలుగా మారి వాహనాలు వెళ్ళడానికి ఇబ్బందిగా మారుతాయన్నారు. అందుకని ట్రాక్టర్ యజమానులకు ముందస్తుగా పోలీస్ వారి హెచ్చరిక అన్నారు. రోడ్డుపైకి వచ్చినపుడు పట్టీలు వేసుకొని నడపాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అలాగే నడిపిస్తే ఎంతటి వరైనా సరే ట్రాక్టర్ ను సీజ్ చేస్తామని ఎస్సై ముందస్తుగా హెచ్చరించారు.

# ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డ నల్ల బెల్లం

**- లింగాల మండల పరిధిలో భారీగా పట్టుబడ్డ నల్ల బెల్లం... ముగ్గురిపై కేసు నమోదు...**

**- 50 బ్యాగుల నల్ల బెల్లం, 40 కేజీల పట్టిక, ఫోర్ వీలర్ తుఫాన్ సీజ్...**

**- నాగర్ కర్నూల్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ గాయత్రి...**




ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జూలై 13:

జిల్లా ఎక్సైజ్ శాఖ ఇన్ఫోర్స్మెంట్ గాయత్రి, తెలకపల్లి సిఐ, ఎస్సై లు లింగాల మండల కేంద్రంలోని రాయవరం, అంబటిపల్లి, యాపట్ల గ్రామాలలో శనివారం రూట్ వాచ్ నిర్వహిస్తుండగా అక్రమంగా నలుగురు వ్యక్తులు ఫోర్ వీలర్ తుఫాన్ వాహనంపై భారీగా నల్లబెల్లాన్ని తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు. అక్రమంగా ఏపీ 07 వై 74 58 గల తుఫాన్ వాహనంలో 50 కేజీల నల్ల బెల్లం, 40 కేజీల పట్టికను తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు. భారీ ఎత్తున నల్ల బెల్లం తరలిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో ఒకరు పరారయ్యారని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. టుబడ్డ వారిలో %ూ%1. గా నరసింహ శెట్టి ముక్కిడి గుండం గ్రామం, %ూ%2. గా వర్థ్య శ్రీను, కొత్త రాయవరం గ్రామం, %ూ%3. గా ఆశనపల్లి రాంబాబు, ముక్కిడి గుండం గ్రామం, %ూ%4 గా హనుమంతు నాయక్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముగ్గురులో ఒకరు ఒకరు ఉన్నారన్నారు. తుఫాన్ వాహనం ను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఒకేసారి భారీ ఎత్తున నల్ల బెల్లం పట్టుబడడంతో అక్రమంగా తరలిస్తున్న వారి గుండెల్లో గుబులు పుట్టించే విధంగా ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తుండడం పై అక్రమ వ్యాపారస్తులకు పెనుభయంగా మారింది. అక్రమంగా నల్లబెల్లం తరలిస్తే ఎంతటి వారి పైన క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి సిఐ, ఎస్సై జనార్ధన్, ఆప్కారి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే రాష్ట్ర స్థాయిలో నిరసన చేస్తాం

మాడుగులపల్లి / నేటి ఫోకస్ న్యూస్ జూలై 13 :

మాడుగులపల్లి మండల కేంద్రంలో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతు రుణమాఫీ రైతు భరోసా బోనస్, రైతు కూలీలకు 12,000, కౌలు రైతులకు 15000 రూపాయలు ఆగస్టు 15 వరకు ఇవ్వకుంటే రాష్ట్రస్థాయిలో రైతుల పక్షాన భారీ స్థాయిలో నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్ రెడ్డి బిజెపి నాయకులు కిసాన్ మోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ప్రమాణ స్వీకారం



మిర్యాలగూడ / నేటి ఫోకస్ న్యూస్ జూలై 13 :

మిర్యాలగూడ ఏఆర్సి గార్డెన్ మిర్యాలగూడ నందు రంగ రంగ వైభవంగా మిర్యాలగూడ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ప్రమాణస్వీకారం మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు ముందుగా గౌరవాధ్యక్షులుగా నూకల వేణుగోపాల్ రెడ్డిని నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీమన్నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. తరువాత అధ్యక్షులుగా గంధం నాగరాజు చక్రి ని ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన కార్యదర్శిగా పందిరి లక్ష్మణ్, కోశాధికారిగా చెరుపల్లి నాగార్జున, ఉపాధ్యక్షులు జలనీల రాజశేఖర్ సద్దాం, కమిటీ మెంబర్స్ అందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ యూనియన్ కు భవన నిర్మాణానికి సహకరిస్తానని చెప్పారు. యూనియన్ లో తీసుకునే నిర్ణయాలు కమిటీ మెంబర్స్ స్వతహాగా కాకుండా అందరూ ఫోటోగ్రాఫర్స్ ఆమోదయోగ్యంగా నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ డివిజన్ ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# నూతన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా శివసేన రెడ్డి ఎన్నికపై హర్షం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జూలై 13:



నూతన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శివసేన రెడ్డి కి నల్లమల్ల కాంగ్రెస్ యూత్ నేతలు మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాదులోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో బాధితులు స్వీకరించిన శివసేన రెడ్డి కి కాంగ్రెస్ యూత్ నాయకులు చత్రు నాయక్, కుంద మల్లికార్జున్, దశరథి పవన్, జబ్బు వెంకట్, శివ మాస్టర్, కృష్ణ నాయక్, శేఖర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# నాగర్ కర్నూల్ జిల్లా సిబిఎం చర్చి నూతన కమిటీ ఎన్నిక

**- చైర్మన్గా ఎన్నికైన సంపత్ కుమార్...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జులై 13:

నాగర్ కర్నూల్ జిల్లా సిబిఎం చర్చి నూతన కమిటీ కార్యవర్గ%శీ%ను శనివారం ఎన్నుకోవడం జరిగింది. నూతన చైర్మన్గా సంపత్ కుమార్, వైస్ చైర్మన్ గా శ్యాముల్ ను పోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.... సీఎం బి చర్చిన్ను ఆధ్యాత్మికంగా ముందుకు నడిపించడానికి నా వంతు కృషి చేస్తూ ఎల్లప్పుడూ మీ సదా సేవలో ఉంటానని తెలిపారు. ఈ బాధ్యతలు నాకు అప్పజెప్పడంపై మరింత ఆత్మవిశ్వాసంతో చర్చి అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. సంఘాన్ని ఐక్యమత్యంగా ఉంచుతూ, సంఘం కార్యక్రమాలను సజావుగా జరపడానికి కృషి చేస్తానన్నారు. నూతన కమిటీ ఎన్నికైన సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీలో ఎన్నికైన సెక్రటరీగా విజయకుమార్, జెంట్ సెక్రెటరీగా దినకర్, ట్రెజరల్ సైమాన్, ఈసీ మెంబర్లుగా... విశ్వ ప్రసాద్, సంసన్, సంపత్ కుమార్, సునీల్ రాజులు ఎన్నికయ్యారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్థిక సహాయం అందజేత

మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి

( నేటి ఫోకస్ న్యూస్ ) జూలై 13 :

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన దండోల్ల నరసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. మృతి చెందడంతో ఆర్థిక సాయం ఐదు వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ తరఫున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్ష నర్సింలు గుప్తా, సిహెచ్ దేవేందర్ రెడ్డి, నాయినిఇంద్రసేనారెడ్డి,బెజగం రవీందర్ గుప్తా , ఎర్రం రవీందర్ గుప్తా, మెంబర్ మల్లయ్య, నర్సింలు, పకీర్ గౌస్, ఏసోబు, దుర్గేష్ పాల్గొన్నారు.

